

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | బుధవారం | నవంబర్ 29,2023 | www.navatelangana.com

ఆ మూడుచోట్ల

గెలుపెవరిదీ ?

- వనపర్తి, గద్వాల, కొల్లాపూర్‌లో కాంగ్రెస్‌కు ఎదురుగాలి
- ప్రచారానికి సీనియర్లు దూరం
- కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టిస్తున్న కార్యకర్తలు



వనపర్తి గద్వాల కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఎదురుగాలి తప్పడం లేదు. ఒక్కోచోట ఒక్కో విధమైన సామాజిక వర్గాలు సీనియర్ నాయకులతో తలనొప్పిగా మారింది. బీఆర్ ఎస్ కు లబ్ధి చేకూర్చేందుకే ఈ మూడు నియోజకవర్గాలలో అధికార బిఆర్ఎస్ నాయకులు పావులు కదుపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వనపర్తి లో కాంగ్రెస్ అభ్యర్థి మేఘ రెడ్డికి మాజీ మంత్రి చిన్నారెడ్డి అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక కొల్లాపూర్ లో జూపల్లి ఓటు బ్యాంకుకు బర్రెలక్క గద్వాల్ లో ఒకే సామాజిక వర్గానీ కి చెందిన వ్యక్తిని బరిలో దించడం వల్ల కాంగ్రెస్ భారీగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మిగతా 4 పేజీల్లో...





కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఖతం

- లీడర్లను కొంటావు కానీ కొడంగల్ ఆత్మగౌరవాన్ని కొనలేవు
- కృష్ణా జలాలను కొడంగల్ కు తీసుకువస్తాం.
- ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ- కోస్గి

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచింది కరెంటు కోతలు, పిల్లల స్కాలర్షిప్ల కోతలతో పాటు రైతుబంధును తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ గెలవగానే 6 గ్యారంటీలు మొదటి క్యాబినెట్ లోనే అమలు చేస్తామని ప్రియాంక గాంధీ అన్నారు. కానీ నేటి వరకు అమలు కాలేదని మండిపడ్డారు. యూపీలో చల్లని రూపాయి తెలంగాణలో చెల్లుతుందా అని అన్నారు. రాహుల్ గాంధీ వంద రోజులలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు ఇప్పటికీ 180 రోజులు అయిన ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ వేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కాలుష్యం అని దీంతో నాయకులు సైతం కలుషితమవుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే టికెట్లను అమ్ముకున్న రేవంత్ రేటెంత రెడ్డిగా మారారని కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారని అన్నారు. టికెట్లు అమ్ముకొని వచ్చిన డబ్బుతో కొడంగల్ లీడర్లను రేట్లు పెట్టి కొంటున్నావు కానీ కొడంగల్ ఆత్మగౌరవాన్ని కొనలేవని అన్నారు. రెండింటికి చెడిన రేవంత్ రెడ్డి కామారెడ్డి, కొడంగల్ లోనూ ఓడిపోవడం ఖాయమని అన్నారు. టిడిపిలో ఉన్నప్పుడు కాంగ్రెస్ను బొంద పెడతా అన్నాడు .. టిడిపిని బొంద పెట్టారు. సోనియాను బలిదేవత అన్నాడు. ఇప్పుడు దేవత అంటున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కొడంగల్ లోని 1,25,000 ఎకరాలకు ఏడాదిలోగా సాగునీరు అందించి తీరుతామని అన్నారు. 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే ఉన్న రేవంత్ ఏనాడైనా గుడి బడి లగ్గానికి వచ్చిండా అని ఎద్దేవా చేశారు. మీ ఎమ్మెల్యే నిత్యం అందుబాటులో కష్టానికి సుఖానికి అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలల తర్వాత మద్దూరు మండలాన్ని మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తామని, చంద్రకళలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ సలీం, బాల్ సింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.



చేసిన పనులు చూసి ఓటెయ్యండి : నిరంజన్ రెడ్డి



వనపర్తి : "తొమ్మిదిన్నరేళ్లుగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఎమ్మెల్యే మంత్రిగా నేను చేసిన పనులు మీ ముందు పెట్టాను. మీ అండతో, కేసీఆర్ గారి సహకారంతో తెచ్చిన నీళ్లతో పండిన వరి కుప్పలు చూపిస్తూ ప్రజలు మళ్లీ మీకే ఓటేస్తామని హామీ ఇస్తున్నారు. అందరి సహకారంతో వనపర్తి జిల్లాకేంద్రంలో రోడ్లు వెడల్పు చేసినం. జిల్లా ఏర్పాటుతో పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రవేట్ సంస్థలు, షోరూంలు ఏర్పాటయ్యాయి. నియోజకవర్గ ప్రజలందరూ గమనించి కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి" అని వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓటర్లను కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. 1లక్ష 20 వేల ఎకరాలకు సాగు నీరు తెచ్చానన్నారు. నియోజకవర్గానికి తాగునీరు తేవడంతోపాటు అనేక గోదాంలను నిర్మించుకున్నామన్నారు. భవిష్యత్తులో దేశానికి అన్నం పెట్టె స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందన్నారు. త్వరలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రానున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో రేపటి భవిష్యత్తు మొత్తం వ్యవసాయమే అవుతుందన్నారు. ఒక పనిని మొదలు పెడితే అది పూర్తి అయ్యే వరకు వదిలి పెట్టనన్నారు. ఉమ్మడి పాలమూర్ జిల్లాలో 5 ఏండ్ల కాలంలో 17 వేల మందికి సి ఎం సహాయ నిధి చెక్కులను ఇప్పించానన్నారు. 3 వేల డబులు బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందించామన్నారు. 250 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరి గురించి సర్వే చేయించి స్వంత స్థలం లేని వారిని గుర్తించి ప్లాట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి,జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సామాజిక ఉద్యమకారుడు బాబు జ్యోతిరావు పూలే : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

100 సంవత్సరాల క్రితమే మను ధర్మ శాస్త్రాన్ని తిరస్కరించి ఆదిమా సమాజంలో మనిషి జీవన విధానం గురించి తెలియజేసిన సామాజిక ఉద్యమకారుడు బాబు జ్యోతిరావు పూలే అని సీపీఐ(ఎం) మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. మానవ మనుగడనే ప్రశ్నార్థకంగా మారుస్తున్న బిజెపి సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా వర్ధంతినీ. సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూలే యొక్క సామాజిక సిద్ధాంతాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనుసరించిన విషయం గుర్తు చేశారు. తను వివాహమాడిన సతీమణి సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలను చేసి సామాజిక గురువుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అత్యంత ప్రమాదకరం: ఏ.రాములు

లౌకిక విధానాలకు తూట్లు పొడిచే బిజెపిని రాష్ట్ర ఎన్నికల్లో పాత రేయాలి. ఎస్సీ, ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా ప్రణాళికలు రూపొందించాలి.విజ్ఞులైన ప్రజలు మతతత్వ మోసపూరిత రాజకీయ నాయకులను బొందపెట్టి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కడియాల మోహన్, రాజు ,భరత్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 2

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

బుధవారం | నవంబర్ 29,2023 | www.navatelangana.com

ఇంటింటి ప్రచారంలో శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద



హన్వాడ : మండల కేంద్రంలో ప్రచారం చివరి రోజు పోటాపోటీగా ర్యాలీలు రోడ్షోలు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొన సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ సతీమణి శారద హన్వాడ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పదేళ్లుగా మండలానికి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ ఎన్నో కార్యక్ర మాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళలకు రూ.400లకు సిలిండర్ , రైతుబంధు పెంపు , గృహలక్ష్మి తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేవతి, సత్యం, సుధా , ఎంపీపీ బాలరాజ్ , జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి , అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ , సింగిల్మండ, వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ , జంబులయ్య ,బాలయ్య , కొండ లక్ష్మయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సింహంలా గర్జించిన అభిమన్యురెడ్డి

రాజాపూర్;రాజపూర్ మండల కేంద్రంలో ఎన్నికా ప్రచారంలో భాగంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేసిన అనుచిత వ్యాఖ్యలపై యువ నేత అభిమన్యు రెడ్డి సింహంలా గర్జించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ మీలాగా డాక్టర్ మల్లు రవిని వెన్నుపోటు పొడిచి టికెట్ కోసం పాకులాడే నైజం నాది కాదు అని గుర్తు చేశారు. అతనికి ఓడించాలని మా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారిని కలిసినావా లేదా అని నిలదీశారు. పార్టీలకతీతంగా ఎవరు వచ్చి మా ఇంటి కడపా తొక్కితే ప్రతి ఒక్కరికి సాయం అంద జేసే నైజం మనదని, వ్యక్తిగత విషయాలపై కామెంట్ చేస్తే చూస్తూ ఊరుకోం.. నీ లాగు ఊడకుండా చూసుకో జాగ్రత్తగా ఉండు అని హెచ్చ రించారు. రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి మాట్లాడుతూ మా ఎమ్మెల్యే మీద మా మండల నాయకుల కామెంట్ చేసినావ్ కదా మా ఎమ్మెల్యే లక్ష్మారె డ్డిని నాన్ లోకల్ అంటావా అలాంటప్పుడు నీది కూడా నాన్ లోకలే మీది రాజా వంశస్తుల కుటుంబం నీకు వేల ఎకరాల భూములు ఇక్కడి నుంచి వచ్చాయి.. ఆనాడు కలం మీ చేతిలో ఉన్నందున ఇష్టానుసారంగా రాసుకు న్నారన్నారు. మేము అభివృద్ధి చేసిన దానికి నేను చేసి నాను అనడం వాస్తవ మేన అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఒక పిచ్చిగా మాట్లాడుతున్నాడని, అలాంటి పేర్లు నేను ఎప్పుడు ఎక్కడ కూడా చెప్పలేదని అలాంటి వాళ్లను మనం లెక్క చేయమన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, యువ నేత అభిమన్యురెడ్డి , జెడ్పీటీసీ మోహన్ నాయక్, సర్పంచ్ బచ్చిరెడ్డి వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నర్సింలు, కో ఆప్షన్ మెంబర్ అల్తాఫ్, రమేష్ నాయక్,ఉప సర్పంచ్ అల్లె శ్రీనుమండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ స్కాలర్స్‌లో మాక్ పోలింగ్



మహబూబ్‌నగర్ : లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో ఘనంగా మాక్‌పోలింగ్ నిర్వహించారు. తెలం గాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యం లో విద్యా ర్థులకు అవగాహన కల్పించేందుకు విద్యార్థుల తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తూ వీవీ ప్యాట్,ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రంను, ఎన్నికలకు కావలసిన యంత్రాలన్నింటినీ తయారుచేసి విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఇవి పని చేయు విధానాన్ని, మన ఓటును ఏ విధంగా వినియోగించుకోవాలో..ఓటు విలువను, ఓటు ప్రాధాన్యాన్ని వివరించారు. మనం వేసే ఓటు ఎంత విలువైందో సమాజాన్ని ఏ విధంగా తీర్చిదిద్దగలదో, విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రధాన ఆచార్యులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార ఘట్టం మగిసింది

బాలానగర్ : అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ ఈ నెల 30వ తేదీన ఎన్నికలు జరుగుతా యని తేదీలు ఖరారు చేయడంతో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఎన్నికల ప్రచారంలోపాల్గొన్నారు. గత 15 రోజుల నుంచి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సాగుతూ వచ్చింది రోడ్‌షోలు ర్యాలీలు పలు రూపాలలో ఎన్నికల ప్రచారం కొనసాగింది. మంగళవారం సాయంత్రం నుంచి ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసింది. బాలానగర్. రాజాపూర్. నవపేట, జడ్చర్ల ,మిడ్జిల్, ఊరుకొండ పేటలలో అధికార పార్టీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం, రోడ్ షోలు ప్రతి గిరిజన తండాలలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ టికెట్ రావడంతో తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అన్ని గ్రామాలలో గిరిజన తండాలలో ప్రచారం పాదయాత్రలో రోడ్షోలు పలు విభిన్న రీతులలో ప్రచారం నిర్వహించారు.



కాంగ్రెస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- 70 ఏళ్లలో మొదటిసారి జిల్లా నాయకుడు సీఎం
- మంత్రి ఓటమి భయంతో వ్యక్తిగత విమర్శలు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి



మహబూబ్ నగర్ : తెలుగు రాష్ట్రంలో 70 ఏళ్ల తర్వాత మొదటిసారి మన ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతున్నాడని కాంగ్రెస అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏ లక్ష్యం ఏ ఆశయాల కోసం అయితే సోనియా గాంధీ ఇచ్చిందో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అమలు చేయలేదని ఆరోపించారు. ఉత్తర తెలంగాణలో జరిగిన అభివృద్ధి , దక్షిణ తెలంగాణలో ఒక్క శాతం కూడా జరగలేదన్నారు. ఈ ప్రాంత వ్యక్తి ముఖ్యమంత్రి అ యితే పుష్కలంగా నిధు లు వచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని తెలి పారు.టిఆర్ఎస్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి చెప్పుకో లేకని మాపై వ్యక్తిగత విమర్శలకు దిగారని గుర్తు చేశారు. మొదటసారిగా బీజేపీ రంగు పోసే ప్రయత్నం చేసి హిందువులను రెచ్చగొట్టే ప్రయత్నంలో విఫలమయ్యారని అన్నారు. రెడ్డి కులం అంటూ బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశాడని వారు తెలిపారు. నీ తొమ్మిదేళ్ల పాలనలో అక్రమ కేసులలో అందరూ బీసీలే అంటూ ఆయన ఆరోపణ చేశారు. నీ భూములు నీ ఆస్తులు నీ అక్రమ సంపాదన కోసమే ఇక్కడున్న ఆఫీసులను నీ సొంత ప్రాంతాల్లోకి మార్చుకున్నావని అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు దౌర్జన్య పాలన కావాలన స్నేహపారణ కావాలని ఓటర్లు తెల్చుకునే సమయం వచ్చిందన్నారు. ప్రజలందరూ ఆలో చించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు ఎన్ పీ. వెంకటేష్, పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, సురేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ లింగం యాదవ్ పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతి బాఫూలేకు ఘన నివాళి



జడ్చర్ల; మండలంలోని బూరుగుపల్లిలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శూద్రులు, అతి శూద్రుల కోసం పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన అక్షర జ్యోతి పూలే అని ఆయన సేవలను కొనియాడారు. తన ఇంటిలో మంచినీటి బావిని తవ్వించి అందరికీ తాగునీరు అందించారన్నారు. పూణే నగరంలో శూద్రులు, అతి శూద్రుల మహా ర్యాలీ ని నిర్వహించి చైతన్య కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. భారతదేశంలో స్త్రీల అందరికీ సమాన హక్కులు అందు బాటులోకి వచ్చే రోజు కోసం పూలే కలలుగన్నాడని తెలిపారు. స్త్రీలు చదువుకుంటేనే సమ సమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన గట్టిగా నమ్మారని అన్నారు. ఈ విధంగా భారత దేశ గతిని మార్చిన వైతాళికుడుగా చరిత్రకెక్కారని పేర్కొన్నారు. మహాత్మా పూలే సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి అనేక రకాలుగా సమాజ మార్పుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ కృష్ణ కుమార్, శంకర్, రామస్వామి, పాండు, రాజశేఖర్,రాజు,శ్రీకాంత్, గొడుగు నర్సింలు ఎడ్ల చెన్నయ్య, నాగరాజు, శ్రీనివాస్,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ముస్లింలు, సంఘాల మద్దతు



మహ బూబ్ గర్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డికీ ముస్లిం సంస్థలు,సంఘా లు మద్దతు ఇస్తున్నట్లు ముస్లిం అడ్వయిజర్ ఫోరం జిల్లా కన్వీనర్ గులాం గౌస్ తెలిపారు. మంగళవా రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. అహ్లె సున్నతుల్ జమాత్,జేఐహెచ్,ముస్లిం లీగ్,తబ్లిఖ్ జమాత్, జమాతే అహ్లె హదీస్,జమాతే ఉల్మా లాంటి తదితర మతపరమైన,సామాజిక సంఘాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలి పారు. కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్డికి నియోజకవర్గ ప్రజలు భారీ సం ఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రానున్న 2024 పార్లమెంట్ ఎన్నికలకు ఇవి పునాది' అని అన్నారు. సమావేశంలో ఆయా ముస్లిం సంస్థలు, సంఘాల ప్రతినిధులు అవజ్ బాహియాల్,మజహర్ షహీద్, రహెమాన్ సోఫి, మీర్ షోయబ్ అలీ, సాదుల్లా, ఇస్మాయిల్, ఖుద్దూస్ , 'హాజీ సలీం, ఖాజామైనద్దీన్, ఖాలెద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి జనం కరువు



బాలానగర్ : అసెంబ్లీ ఎన్నికలు ముగుస్తున్న సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ వస్తున్నాడని మండలంలోని కేతిరెడ్డిపల్లిలో సమాచారంతో గ్రామస్తులు జన సమీకరణ చేశారు. ఒంటిగంట వరకు మాజీ ఎమ్మెల్యే రాకపోవడంతో జనం తిరిగి వెళ్లిపోయారు.మాజీ ఎమ్మెల్యే ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పూలమాలతో శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే ఎర్ర శేకర్ జాలుగడ్డకు వెళ్లిపోయారు. జిల్లా గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు. బాలానగర్ మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, నాగిరెడ్డి, సర్పంచ్ రామ్ రెడ్డి, శంకరయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రావు, నర్సిములు సన్మానించారు.

నవతెలంగాణ
3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
బుధవారం | నవంబర్ 29,2023 | www.navatelangana.com

2న మండల సర్వసభ్య సమావేశం

ఉండవల్లి : డిసెంబర్ 2న ఉండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ బీ సమ్మ అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహి స్తు న్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు, అధికారులు విధిగా హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

జోరుగా ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

ఉండవల్లి : డిసెంబర్ 3న ఓటింగ్‌లో భాగంగా శాసన సభ ఎన్నికల్లో పోటీ అభ్యర్థులు మంగళవారం ప్రశాంతంగా ప్రచారం ముగించారు. భారత రాష్ట్ర సమితి అల్లంపూర్ అసెంబ్లీ అభ్యర్థిగా విజయుడు ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో చివరిరోజు ప్రచారం ముమ్మరంగా సాగింది. కాంగ్రెస్ నుంచి సంపత్‌కుమార్, బీజేపీ నుంచి రాంగోపాల్ ప్రచారం చేశారు. ఓటర్లు తమ అమూల్యమైన ఓటు వినియోగించుకోవాలని సూచించారు.



ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

• బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం



ఊట్కూర్ : ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ఊ ట్కూర్ , నిల్ గుర్తి, లక్ష్మీ పల్లి , బిజ్వార్ అవుసలోనిపల్లి, పెద్ద జట్రం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది న్నరేండ్లలో బీఆర్ఎస్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలు వెలుగు నింపిందన్నారు.పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే మరో ఐదేళ్లు సేవకుడిగా పనిచేసి అభివృద్ధి చేస్తానన్నారు.తన హయంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. అంతకుముందు చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , స్థానిక ఉపసర్పంచ్ ఈబాదుల్ రహమాన్ , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జమీర్‌అలీ , హెూటల్ ఖాళీక్ .ఆసిబ్. గంగా ధర్ , తరుణ్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్ సామి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే వర్ధంతి



ఉండవల్లి : మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి వేడుకలను మండల నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారంమండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు మద్దిలేటి, శేఖర్, మండల ప్రజలు పాల్గొన్నారు.

గట్టు : సంఘసంస్కర్త , సామాజిక ఉద్యమకారుడు రచయిత మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గట్టు బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాలకు చదువు, రిజర్వేషన్లు అమలు, మహిళలకు చదువుకునేహక్కు వచ్చిందంటే ఆది జ్యోతిరావు పూలే చేసిన పోరాట ఫలితమేనని పేర్కొన్నారు.భవిష్యత్తులో పూలే అడుగుజాడల్లో నడవాలని, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నాగేంద్రం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఏసన్న, సురేషు, సామేలు, జయలక్ష్మి, సరోజ, దేవి, శాంతి, నాగేశ్వరి, మునెప్ప, పాండు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగిన ఎమ్మెల్యే అభ్యర్థి రోడ్ షో

ధరూర్ : తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నుంచి లింగంబావి మీదుగా ప్రారంభమైన ఈ రోడ్ షో చేపల మార్కెట్, రాఘవేంద్ర కాలనీ నుంచి కృష్ణారెడ్డి బంగ్లా, గాంధీ చౌక్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ మార్గ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి క్యాంప్ కార్యాలయం వరకు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత మాట్లాడుతూ అన్ని వర్గాలను మోసగించి, ఇబ్బందులకు గురి చేసిన బీఆర్ఎస్, బీజేపీలను ఎన్నిక లలో ఓడించాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని నూ తన సంవత్సరంలో నవశకాన్ని ప్రారంభిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,నల్లారెడ్డి, వసీమ బేగం ఇషాక్,సిపిఐ



ఆంజనేయులు, గంజిపేట్ రాములు, షాఫివుల్లా, యూసుఫ్, గంజిపేట్ తిమ్మన్న, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, తుమ్మల నరసింహ, కరాటే సత్యం, రాము యాదవ్, కొత్త గణేష్, జమ్మిచేడు తిమోతి, ఆనంద్, మజీద్, మ్యడం రామకృష్ణ, ఎకే. వెంకటన్న, మోహన్, జహంగీర్, జమల్, గంజిపేట్ రాము, ఆంజనేయులు, కుంట రవి, నరిసింహులు, అప్సర్, సామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

• అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండలంలోని బోయలగూడెం, ఇందువాసి, చమఖాన్ దొడ్డి, బలిగేర, మాచర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థికి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డలో పేదల కష్టాలు తీరుస్తానని, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.గద్వాల కోట పైన బహుజన జెండా ఎగురవేయాలన్నారు. ఆత్మగౌరవం, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాడుదామని అన్నారు. నడిగడ్డ మార్పు కోసం నడిగడ్డ ప్రజల ఆకాంక్ష కోసం, విద్య,వైద్యం,అభివృద్ధి, సంక్షేమం కావాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమన్నారు. నడిగడ్డ ప్రజలు అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి పరశు రాముడు అవని శ్రీ వెంకట్రాములు గట్టు మండల అధ్య క్షుడు బలరాం నాయుడు,ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్,ఆయా మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెకు నిప్పు..

ధరూరు :మండలంలోని పాతపాళెం గ్రామానికి చెందిన నర్సింహులు గుడిసెకు నిన్న రాత్రి నిప్పు పెట్టారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పల్లెపల్లె తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తుంటే ఆ విధానాలు నచ్చి వెంబడి తిరుగుతున్న నర్సిములుపై పగ పెంచుకొని గుడిసెకు నిప్పటించారు. ఈ సంఘటనపై గొంగళ్ల రంజిత్ కుమార్ స్పందిస్తూ పేదల మీద అణగారిన వర్గాల మీద దాడులు, దహనాలకు పాల్పడడం మీకు కొత్తకాదని, ఇలాంటివి పిరికిపందల చర్య అనీ ఖండించారు. స్థానిక పోలీసులతో మాట్లాడి దుండగులను పట్టుకొని చట్టపరమైన శిక్షలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గట్టు : మండలంలోని ఎల్లందొడ్డి, తరాపురం, జోగన్ గట్టు, గ్రామాల్లో జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థిబండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తరపున ఈవీఎం నమోనాతో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. 30న కారు గుర్తుకు ఓటేసి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



అయిజ సంత బంద్

ఉండవల్లి : అల్లంపూరు చౌరస్తాలోని వ్యవసాయం మార్కెట్ యార్డ్ కి సంబం ధించిన అయిజ మార్కెట్ సంత గురువారం ఎన్నికల సంద ర్భంగా బంద్ చేస్తున్నట్లు వ్యవ సాయ మార్కెట్ కార్యదర్శి ఎల్ల స్వామి మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. అయిజ మార్కెట్ సమీప గ్రామాల్లోని రైతులు, వ్యాపారస్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. తదు పరి సంత యధావిధిగా కొనసాగించనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ

సకల జనుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

- మాజీ ఎంపి మందా జగన్నాథం ,కసి రెడి నారాయణరెడ్డి..

నవ తెలంగాణ వెల్దండ



తెలంగాణ రాష్ట్ర సకల జనుల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలోకి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ మంద జగన్నాథం , కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని చోక్కనపల్లి, బండోన్ పల్లి బొల్లంపల్లి, చల్లపల్లి , గుండాల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గారికి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ రోడ్ షో, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలుఅందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతు ందన్నారు. వర్గ భేదం లేకుండా, చిన్న పెద్ద తేడా అనేది లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పాలనలో న్యాయం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్ , జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల జంగయ్య యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి , కృష్ణ , శ్రీను, హమీద్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల మద్దతుతో విజయం సాధిస్తా..!

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం
- విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

ఈ అసెంబ్లీ ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు కసిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుదేశించి ఆయన ప్రసంగించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తానని అన్నారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తానని, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కల్వకుర్తికి హైదరాబాద్ ప్రాంతం అతి సమీపంలో ఉన్నందున విద్యాసంస్థలను ఏర్పాటు చేయడానికి నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఐదేళ్లలో నియోజకవర్గం రూపురేఖలు మార్చి రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయం మేరకు అవసరమైన చోట కొత్త మండలాలను ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కల్వకుర్తిలో 30 నుంచి 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపి బీఆర్ఎస్ అభ్యర్థులు రెండవ స్థానం కోసం పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం తోనే అమలు చేస్తుందన్నారు. ఈ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలందరూ ప్రలోభాలకు గురికాకుండా విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

-కసిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన అర్ధదారులని కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని గచ్చు బావి నుంచి బస్టాండ్, మహబూబ్ నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి కసిరెడ్డి నారాయణరెడ్డి కి అనుకూలంగా కార్యకర్తలు నినాదాలు చేశారు. డీజే పాటలకు కార్యకర్తలు స్టెప్పులు వేశారు. ర్యాలీలో కసిరెడ్డి తోపాటు, సి డబ్ల్యూ సి సభ్యులు వంశీచంద్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అర్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పాల్గొన్నారు.

టిఆర్ఎస్‌లోకి చేరిక



నవతెలంగాణ- తాడూర్

కాంగ్రెస్ బిజెపి నుండి వీడి బిఆర్ఎస్ లో చేరిన సంగములు జయరాం ధర్మకారి బాబూజీ వారి కుటుంబం మర్రి జనర్ధన్ రెడ్డి తాడూర్ గ్రామ అభివృద్ధి చూసి మర్రి జనర్ధన్ రెడ్డి అభివృద్ధి చేసినంతగా మరి ఎవరు చేయరులేదని తాడూరులో ఇంతకాలం పాత జడ్పీ హైస్కూల్ తీసివేసి తన ట్రస్టు ద్వారా అద్భుతంగా జడ్పీ హైస్కూ నిర్మించడానికి నిదర్శనం అని అందుకే బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యార రమేష్ టిఆర్ఎస్ నాయకులు అనపర్తి శ్రీనివాసులు బాలకృష్ణ కు హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు కార్యక్రమంలో చింత సత్తి ఎర్రోళ్ల మహేందర్ కోళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలుపు కోసం బైక్ ర్యాలీ

నవతెలంగాణ -బాలానగర్

జడ్చర్ల టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మంగళవారం బాలానగర్ మండల పరిధిలోని ఉ ఊడిత్యాల గ్రామం నుండి జడ్చర్ల వరకు భారీ బైక్ ర్యాలీ ఊ డిత్యాల గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారం ముగుస్తున్న సందర్భంగా బాలానగర్ మండలం నుండి అన్ని గ్రామాల నుంచి బైకులు జడ్చర్లకు ర్యాలీగా వెళ్లాయి. ఒడిత్యాల గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం

నవతెలంగాణ - అచ్చంపేట

ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆ పార్టీ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జీలకర్ర బాలీశ్వరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళ వారం హైదరాబాదులోని గాంధీభవన్ లో తెలంగాణా ఎన్నికల పరిశీలకురాలు, దీపదాస్ మున్షి మంగళవారం కలిసి వివరించారు. జిల్లా అధ్యక్షులు అల్ ఇండియా బాబు జగజీవనరామ్ సమతా మూమెంట్,ఆల్ ఇండియా క్రిస్టియన్ మహిళా నాయకురాలు, బెట్టినాలంక, రాణికా దాసు, నాయకులు పాస్టర్ రమేష్,కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేసినట్లు వారు ప్రకటించారు ఉమ్మాడి మహబూబా నగర్ జిల్లా లో 14 అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్వంశీకృష్ణ గెలుపు ఖాయమన్నారు.

ఆ మూడుచోట్ల గెలుపెవరిదీ..?






నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ దూకుడుతో ఉంటే కొల్లాపూర్ గద్వాల వనపర్తి నియోజకవర్గాలలో మాత్రం చతికిలబడింది. ఒక్కో దగ్గర ఒక్కో విధమైన సమస్యతో అభ్యర్థులు వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. 15 రోజుల క్రితం వరకు గెలుస్తామనుకున్నవారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుంది. ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ నుండి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఇక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మొదటి నుండి పోటీపడిన మాజీ మంత్రి చిన్నారెడ్డి చివరికి పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డికి అవకాశం ఇచ్చారు. అవకాశం ఇచ్చిన చిన్నారెడ్డి మాత్రం ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఆయన అనుచరులు కార్యకర్తలు ఎవరూ ప్రచారానికి రావడం లేదు. దీంతో మెగా రెడ్డి గెలుపు పై నీలి నీడలు కమ్ముకున్నాయి. మాజీ మంత్రి చిన్నారెడ్డి మద్దతిస్తే మేఘారెడ్డి గెలుపు సునాయాసం. చిన్నారెడ్డి దూరం ఉండడంతో నిరంజన్ రెడ్డికి గెలుపు నల్లేరు మీద నడకే. చిన్నారెడ్డిని అధికార పార్టీకి చెందిన నాయకులే కాంగ్రెస్ కు దూరంగా ఉంచారనే విమర్శలు వస్తున్నాయి.

ఇక గద్వాల నుండి అధికార బీఆర్ఎస్ అభ్యర్థిగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బరిలో ఉన్నారు. అతనికి పోటీగా జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ నుండి నిలబడ్డారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఢీకునే శక్తి సరిత కు ఉందనే అంచనా తో టికెట్ ఇచ్చారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన సరితకు ఈ నియోజకవర్గంలో మంచిపట్టుంది. బీసీలు అత్యధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో కురుమల ఓట్లు కీలకము. ముఖ్యంగా ఇక్కడి నుండే మరో కురుమ అభ్యర్థి ఫార్వర్డ్ బ్లాక్ నుండి పోటీపడుతున్నారు. ఇతను గతంలో బిఎస్‌ఎఫ్ నుండి పోటీ చేసి మంచి ఆదరణ పొందారు. ఇప్పుడు ఫార్వర్డ్ బ్లాక్ నుంచి బరిలో నిలిచారు. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో బీసీల ఓట్లు చీలిపోయే అవకాశం ఉంది. బీసీల ఓట్లు చీలడంతో అధికార పార్టీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విజయవకాశాలు కనిపిస్తున్నాయి. సరితను ఓడించాలన్న కారణంతోనే బిఎల్ఎఫ్ నుండి రంజిత్ కుమార్‌ను రంగంలోకి దింపారనే విమర్శలు వస్తున్నాయి.



కొల్లాపూర్ నుండి అధికార పార్టీ ఎమ్మెల్యేగా బీరమ్ హర్షవర్ధన్ రెడ్డి బరిలో నిలిచారు. ఇతనికి ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ నుండి పోటీలో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతో జూపెల్లి కృష్ణారావు సునాయాసంగా గెలుస్తాడనే ప్రచారం జరిగింది. అయితే ఇక్కడి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నిరుద్యోగ యువతీ బర్రెలక్క బరిలో నిలిచారు. దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో పాటు యువత విద్యార్థులు బర్రెలక్క శిరీషకు వేసి అవకాశాలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లతో గట్టు ఎక్కాలి అనుకున్న జూపల్లి ఆశలు నిరాశగానే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించదానికి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడానికి టిఆర్ఎస్ నాయకులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చడానికి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడానికి ప్రత్యర్థులను బరిలో పెడుతున్నారు. గద్వాల కాంగ్రెస్ అభ్యర్థికి ఒకే సామాజిక వర్గానికి చెందిన రంజిత్ కుమార్ యాదవ్ ను పోటీ పెట్టారు. వనపర్తి లో మెగా రెడ్డినీ ఓడించాలంటే మాజీ మంత్రి చిన్నారెడ్డిని ప్రచారానికి దూరంగా ఉంచారనే విమర్శలు వస్తున్నాయి. ఇక కొల్లాపూర్ లో అయితే విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. జూపల్లి ఉపయోగించుకుంటే గెలుపుకు డోకా లేదు. అయితే ఇక్కడ నుండి నిరుద్యోగ యువతీ బర్రెలక్క పోటీ పడడంతో ఇక్కడ గెలుపోటములు మారిపోయాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలి అధికార పార్టీకి అనుకూలంగా మారే అవకాశా లున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఇదే పరిస్థితి అనేక చోట్ల నెలకొంది. కొన్నిచోట్ల బీఎస్పీని మరికొన్ని చోట్ల బీజేపీని రంగంలోకి దించి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడుగడుగునా అడ్డుకుంటున్నారు.

బీఆర్ఎస్ వింటే మేమంతా: బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ- కొల్లాపూర్



కొల్లాపూర్ పట్టణంలో మహిళలు యువ కులు పట్టణ ప్రజలు భారీ ర్యాలీతో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ చేపట్టారు. ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లా డుతూ ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించి వేయాలని తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గాన్ని మూడు న్నర సంవత్సరాల లోపు టైంలో అభివృద్ధి చేసి చూపెట్టమన్నారు. రైతులకు మూడు గంటల కరెంటు సరిపో తుందన్నారు. చెప్పడం ధరణికి ఎత్తివేస్తా నన్నడం కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీ మేనిఫెస్టో ప్రజలను మభ్య పెడుతుందన్నారు. పాచికలు వేస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్లు వేయించు కోవాలని ఆలోచనతో వస్తున్నా రన్నారు. వారికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మహిళలు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం గువ్వలోని పల్లి, పెనిమిళ్ల,సీబీ తాండల గ్రామంలో మంగళవారం రోడ్ షోలో పాల్గొన్న నల్లమల ముద్దుబిడ్డ అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారికి ఆయా గ్రామాల ప్రజలు భ్రమరథం పట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడే జరిగిన అభివృద్ధి పనులుతప్ప ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం, స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఏ ఒక్క పనైనా చేశాడా అని నిలదిశాడు. హామీలు చెప్పడం తప్ప అమలుకు నోచుకోలేదు. ప్రచారంలో భాగంగా గువ్వలోని పల్లి గ్రామానికి చెందిన 15 మంది టిఆర్ఎస్ పార్టీ వీడి వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పిన వంశీకృష్ణ సాధారంగా ఆహ్వానించారు.

అభివృద్ధి బాంధవుడు ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ- తెలకపల్లి

నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి బాంధవుడు బుడుగు బలహీనవర్గాల సంక్షేమ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అని సంక్షేమాన్ని చేసిన పనులను చూసి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సతీమణి మర్రి జమున అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు స్థానిక నెహ్రూ చౌరస్తా వద్ద రోడ్ షోలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో దూసుకు పోతుందని దానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమం అని పార్టీ ప్రజలకు ఎన్నో రకాల ప్రజా ఉపయోగపతకాలను అందించి ందని అన్నారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాధవరం హను మంతరావు,ఎంపీపీ కొమ్ము మధు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు, పాల్గొన్నారు

చట్టసభల్లో భవిష్యత్తు

నవతెలంగాణ- కొల్లాపూర్



మాదాసి కురువ మదరి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం మహబూబ్ ఫంక్షన్ హాల్ లో పాల్గొని మాట్లాడారు. అవకాశం కోసం మాట్లా డడం లేదని మీ విషయం పట్ల అసెంబ్లీలో మాట్లాడ మన్నారు. రాజకీయ జీవితంలో మీ పాత్ర ఉండాలన్నారు కులాల మధ్యలో చిచ్చులు పెట్టి చూసే వ్యక్తి జూపల్లి కృష్ణారావు అన్నారు. మీ సమస్యను పరిష్కరిస్తామని నేటి వరకు ఎందుకు హామీ ఇవ్వలేకపోతున్నాడని మీరు గమనించాలన్నారు. అవకాశ రాజకీయాలు చేసే వ్యక్తి జూపల్లి అన్నారు. మీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా నా వంతు తప్పకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ మదరి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తా

- ప్రతి సెంటు భూమికి సాగునీరు అందిస్తా...
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు



నవతెలంగాణ -అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో శంకుస్థాప చేసిన ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి సెంటు భూమికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసి ఆశీర్వదించండి అండగా నిలబడతానని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాజకీయ జన్మనిచ్చిన అచ్చంపేట ప్రజలను ఎప్పటికీ మర్చిపోలేనని కృష్ణా నది నీళ్లతో రైతులకు కాళ్లు కడుగుతా చెప్పాను అమలు చేశానని గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా దాడులకు పాల్పడుతూ కొత్త విధానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీసుకొస్తున్నాడని , రాయలసీమ నుంచి కిరాయి రౌడీలను తీసుకువచ్చి నేడో ..రేపో దాడి చేసే కుట్ర జరుగుతుందని అచ్చంపేట ప్రజలు, అభిమానుల ధైర్యంతో ఎదుర్కొంటానని అన్నారు. ఆమనగల్ వరకు మెట్రో రైలు విస్తరించడం జరుగుతుందని దీన్ని ఆసరాగా చేసుకొని నియోజకవర్గంలో ఐటి రంగాన్ని అభివృద్ధి పరిచి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశాలు కల్పిస్తానన్నారు. మద్దిమడుగు సమీపంలోని ఆంధ్ర తెలంగాణను కలిపి కృష్ణా నదిపై వంతెన నిర్మాణానికి ఢిల్లీ అధికారులతో చర్చించినట్లు గుర్తు చేశారు. సముద్రమట్టానికి 670 మీటర్ల ఎత్తులో ఉన్న పదరా అమ్రాబాద్ మండలాలకు సాగునీరు అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు అన్నారు. నల్లమల్ల ప్రాంతంలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా సేవ్ నల్లమల్ల పేరుతో ఉద్యమాలు నిర్వహించి స్వయంగా అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్రానికి పంపించిన జరిగిందని గుర్తు చేశారు. అచ్చంపేటలో కుల రాజకీయాలు చేస్తున్న వంశీకృష్ణకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ చైర్మన్ అరుణ, మున్సి పల్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరామ్ , రైతు సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే : జూపల్లి

నవతెలంగాణ - కోడేరు



బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చి ఏ ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించలేదని అదేవిధంగా నిరుద్యోగులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో పంట పొలాలు పచ్చగా ఉన్నాయంటే కాంగ్రెస్ నిర్మించిన డ్యామ్ ల వల్లే సాధ్యమైందన్నారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోలు డీజిల్ ధరలు పెంచడమే కాక వంట గ్యాస్ సిలిండర్ ధరలను విపరీతంగా పెంచి పేదలను ఇబ్బందులకు గురిచేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు అమలు చేసే ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేతురి వెంకటేష్, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు, అబ్దుల్ కరీం, మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వరరావు,ఎంపిటిసి దేవమ్మ కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

అభివృద్ధి చేశా ఆదరించండి :బీరం



నవతెలంగాణ -కోడేరు

కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, మరొకసారి ఆదరించండి అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నాలుగున్నర ఏండ్ల పాలనలో రెండేళ్లు కరోనా ఉన్నప్పటికీ కూడా కరోనా లాక్ డౌన్ లో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేశానన్నారు. మిగిలిన రెండు నరేళ్లలో కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేశానని ఆయన అన్నారు. ఎలాంటి కుట్రలు కుతంత్రాలు లేని ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేశానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమాన్ని గుర్తించి కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, సర్పంచ్ వెంకటస్వామి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులున్నారు.

యువత ఉద్యోగాల కోసం రెండు వందల ఎకరాల్లో పరిశ్రమలు నిర్మిస్తా : మర్రి



తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల యువత కోసం రెండు వందల ఎకరాల్లో పరిశ్రమల నిర్మించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు కావడంతో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలకు బంజారా బిడ్డలకు ?200 కోట్లతో సేవాలాల్ మందిరాన్ని నిర్మిస్తాను అన్నారు. అదేవిధంగా ముస్లింలు మైనార్టీలకు 200 కోట్లతో షాది ఖానా నిర్మిస్తామని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 50 ఎకరాలకు సాగునీరు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికీ 1550 సామూహిక వివాహాలు చేశామని తెలిపారు. డిసెంబర్ 30లోగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాఫీలను ఇస్తాను అన్నారు 40 సంవత్సరాలపాటు అధికారాలు రాజకీయం చేసిన దామోదర్ రెడ్డి ప్రజలకు ఓరగా పెట్టిందేమీ లేదు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ రైతుబంధు అధ్యక్షుడు వెంకటస్వామి విండో ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు హుస్సేనీ కవిత కొత్త వెంకటేష్ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : దాదాపు రెండు నెలలుగా ఎన్నికల ప్రచార పాటలతో నిద్రలేచిన పాలమూరు.. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం పరి సమాప్తం అయింది. ప్రచారాలన్నీ గప్ చుప్ కావడంతో కార్యకర్తలు నాయకులు రహస్యంగా గడపగడపకు వెళ్లి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. ఎలక్షన్ క్యాంపెయిన్ సోమవారం సాయంత్రం ఐదు గంటలకి ముగియడంతో బజారులన్నీ వెలవెలబోయి. బహిరంగ సభలు, రోడ్ షోలు, ర్యాలీలు, స్ట్రీట్ కార్నర్ మీటింగులు, వివిధ సెక్షన్ల ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాలు.. ఇలాంటి అనేక ప్రోగ్రామ్‌లతో జిల్లాలో నెలకొన్న కోలాహలం మరో సద్దుమణిగింది. ఇక మనకు అవి కనబడవు, వినబడవు. ఢిల్లీ నేతలు, కేంద్ర మంత్రులు, పొరుగు రాష్ట్రాల సీఎంలు, నేతలు మన ఊర్లల్లోకి రాకపోవచ్చు.. జిల్లాలోని 14 నియోజ కవర్గాల్లో సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగిసింది. 14 నియోజక వర్గాల్లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సాయంత్రం 5 గంటలకేప్రచారం ముగిసింది కాగా, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

మా ఓట్లన్నీ కారు గుర్తుకే

నవతెలంగాణ -తిమ్మాజిపేట

మండల కేంద్రానికి చెందిన దానం చెన్నయ్య పద్మమ్మ దంపతులు బీఆర్ఎస్‌పై ప్రత్యేక ఆదరణ చూపారు. ఎన్నికల నేపథ్యంలో మా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి కె వేస్తాం. దయచేసి మా ఇంటికి ఇతర పార్టీల నాయకులు రావొద్దు అని దంపతులు తమ ఇంటి గేటుకు ప్రత్యేకంగా రాసిన ఫ్లెక్సీ ని అతికించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అలాగే పేదింటి ఆడపిల్లల పెళ్లి చేశారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు వెల్లడించారు.

ధర్మసమాజ్ పార్టీ కి మాదిగ జాగృతి సంఘం మద్దతు

కోడేరు : పూలే ఆలోచన, అంబేద్కర్ సిద్ధాంతం, కాన్షీరాం పని విధానంతో నడుస్తున్నటువంటి ధర్మసమాజ్ పార్టీకి మాదిగ జాగృతి సంఘం సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందని ఆ సంఘంనాయకులురాము, స్వామి, శివ,స్వామి, మహేష్, రాముడు, సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉప్పెనల ఉప్పునుంతల కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం ప్రచార చివరి రోజున ఉన్నందున కాంగ్రెస్ శ్రేణులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపే ఆశయంగా మద్దతు తెలిపారు.మండల నాయకుడు అధ్యక్షుడు కట్టారంత రెడ్డి ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, జెడ్పీటీసి అనంత ప్రతాపరెడ్డి, ఉప్పునుంతల సర్పంచి, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

వెల్దండలో పోలీసుల కవాతు..

వెల్దండ : 2023 శాసనసభ ఎన్నికల నేపథ్యంలో వెల్దండ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర బలగాలు , పోలీస్ సిబ్బంది తో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పోతే పల్లి గ్రామంలో పోలీసులతో కావాతు నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గోపాల్ నాయక్ బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. కార్యక్ర మంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి , సర్పంచ్ వెంకటేశ్వర రావు , మాజీ వైస్ ఎంపిపి లు వెంకటయ్య గౌడ్ , అనిల్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు చంద్ర మోహన్ రెడ్డి, మదు సూధన్ రెడ్డి , జైపాల్ నాయక్ , నాగులు నాయక్ , వెంకటయ్య ముదిరాజ్ , శ్రీను నాయక్ , మల్లేష్ ముదిరాజ్ , ఉప సర్పంచ్ నరసింహ , జంగయ్య , శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

నవతెలంగాణ- వంగూరు

జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వప్పయ్య అన్నారు మండల కేంద్రంలో మంగళవారం పూలే వర్ధంతి సందర్భంగా బీసీ మండల కమిటీ పార్టీ ఆధ్వర్యంలోపూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన ఎనలేని సేవలను కొనియాడారు పూలే ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు తిరుపతయ్య శాలివాహన సంఘం అధ్యక్షులు దశరథం సైదులు సాయిలు ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీను జనార్ధన్ కమలాకర్ నారమోని చంద్రయ్య సత్యనారాయణ కర్నాటి గెలవయ్య స్వామి వగ్గు నారాయణ రవి రమేష్ గువ్వ శివ శంకర్ జంగయ్య మోహన్ తదితరులు ఉన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం: కలెక్టర్

నవతెలంగాణ కందనూలు



జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ కొనసాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎన్ఐసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి మాట్లాడారు. ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. ఆ తరవాత అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎక్కడ కూడా ఏ విధమైన ప్రచారం కూడా నిర్వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. 30వ తేదీన ఉదయం 5 గంటల్లోగా ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆయన స్పష్టం చేశారు. 48 గంటల ముందు ఓపీనియన్ పోల్స్, డిబేట్, ఇంటర్వ్యూలు, అనాలసిస్ వంటివి నిర్వహిస్తే నిబంధనల ఉల్లంఘనల కిందకు వస్తుందని తెలిపారు. పార్టీల నాయకులు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయడం, ఓటర్లకు వాహనాలు ఏర్పాటు చేయకూడదని, ఆ పనులు ఈసీఐ యంత్రాంగం ద్వారా చేపడుతోందన్నారు. 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. ఎంసీసీ ఉల్లంఘనలు, మద్యం, డబ్బులు పంపిణీకి సంబంధించిన ఫిర్యాదులు ఉంటే కాల్‌సెంటర్ 1950, సీ విజిల్‌లో నమోదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వదంతులు సృష్టించవద్దని, అనుమానాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి నివృత్తి చేసుకోవాలన్నారు.ఎన్నికల విధుల్లో నియామకమైన ఉద్యోగులు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ దాఖలు చేసేందుకు 29వ తేదీ వరకు అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జిల్లాలో 3 నియోజకవర్గాలలో 7 లక్షల 90 వేల 76 మంది ఓటర్లు ఉన్నారు.అందులో పురుషఓటర్లు 3,57226 మంది, మహిళా ఓటర్లు35,1838 మంది ఓటర్లు.9139 సీనియర్ సిటిజన్ ఓట్లు ఉన్నారని,5138 మంది దివ్యాంగ ఓటర్లు జిల్లాలో ఉన్నట్లు తెలిపారు.97321 మందికి ఎపిక్ కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లావ్యాప్తంగా 802 పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు.జిల్లాలో 5600 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. జిల్లాలో బందోబస్తు విధులకు 2700 మంది సిబ్బందిని వినియోగించు కొన్నున్నా మన్నారు. 11 కంపెనీల కేంద్ర పారా మిలిటరీ బలగాలు1084 మంది పోలీసు సిబ్బందిని జిల్లాకు కేటాయించాలని కోరామన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అభ్యర్థులు, పార్టీలు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.మీడియా ప్రతినిధులు కూడా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని మీడియా దృష్టికి వచ్చిన ఏ సంఘటనైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో ఏపీఆర్ఓ తిరుపతయ్య వివిధ పత్రికల చానల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ని గెలిపించండి : మల్లు రవి

నవతెలంగాణ-తెలకపల్లి

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి చేరుకున్నవారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో బుడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం వారికి మేలు చేసే విధంగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశామని కానీ నేటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాల సంగతి మరచి బి ఆర్ ఎస్ కార్యకర్తల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. బి ఆర్ఎస్ ఎన్ని కుతంత్రాలు చేసిన ప్రజల హృదయాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని బలంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణా సౌకర్యం, యువతకు రెండు లక్షల ఉద్యోగాల వరకు భర్తీ చేస్తామని ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేస్తామని పెళ్లి చేసుకున్న మహిళలకు లక్ష రూపాయలనగదుతో పాటు తులం బంగారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు కాదు.. అబద్ధాల గ్యారంటీలు..

నవ తెలంగాణ వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగరడం కాయమని జైపాల్ యాదవ్ యువసేన వెల్దండ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలే అశోక్, సీనియర్ నాయకులు గజ్జ బచ్చన్ గౌడ్ , పోలే అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లు ఆరు అబద్దాలనీ వారి విమర్శించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మగోని తిరుపతయ్య గౌడ్, పోలే తిరుపతయ్య కొమ్ము శ్రీకాంత్, పోలే రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల కోడును ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు .

నవతెలంగాణ- వంగూరు

ఎలక్షన్ కోడ్ ను ఉల్లంగిస్తే చర్యలు తప్పవు అని సిఐ సోమ నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ బలగాలతో కవత్ నిర్వహిస్తూ వంగూరు మండల కేంద్రంతోపాటు చౌదర్పల్లి మరిన్ని గ్రామాలలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ప్రచారాలు డబ్బులు మద్యం విక్రయాలు చేసినట్టు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు . కావున జనాలు ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో పెట్టుకొని వ్యవహారాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తాడూరు మండల కేంద్రాన్ని దత్తత తీసుకుంటా

తాడూర్ : మండల కేంద్రాన్ని దత్తత తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తాడూరు మండల కేంద్రంలోని రోడ్ షో నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ తాడూరు మండలాన్ని కేంద్రాన్ని దత్తత తీసుకొని సెంట్రల్ లైటింగ్ డివైడర్ సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ మొదలైన పనులను పూర్తి చేస్తానని ముచ్చటగా మూడోసారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యార రమేష్,ఎంపీపీ శ్రీదేవి, గ్రామ సర్పంచ్ యాదమ్మ, వైస్ ఎంపీపీ శివ లీల ,మండల నాయకులు



బాలకృష్ణ, మాసన్న, పర్వతాలు, బాలయ్య, లక్ష్మయ్య, గ్రామ యువకులు రాజు, బాలస్వామి, రమేష్, కాశన్న ,పరశురాములు శేఖర్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మర్రి జనార్దన్ రెడ్డికే మా మద్దతు

నవతెలంగాణ- తాడూర్

మర్రి జనార్దన్ రెడ్డికే మా మద్దతు అని అతనికి ఓటు వేసి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తాడూరు మండల కేంద్రంలోని వృద్ధులు తమంతటికి తాము టిఆర్ఎస్ కు ప్రచారం నిర్వహించారు తమకు ఆసరా ఇచ్చే వాళ్లకే వారికి మేమ తోడుంటామని నినాదాలు చేసుకుంటూ వీధుల గుండా ప్రచారం నిర్వహించారు వస్పర్ హుస్సేన్ వెన్నుపోతుల చెన్నయ్య కొండ్ల మురళి కత్తి చంద్రయ్య పాల్గొన్నారు

మంచం గుర్తుకు ఓటెయ్యండి

నవతెలంగాణ- తాడూర్

గుర్తుకే ఓటేయండి ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం విజయ్ అన్నారు. తాడూరు మండల కేంద్రంలోని ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మళ్లీ దొరల రెడ్డి చేతులకే అధికారం పోతుందని బహుజనులు అనుగుదొక్కే ప్రయత్నమేనని అన్నారు. అందుకు నాలుగో నెంబర్ పై మంచం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే నాగర్ కర్నూల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామచందర్ నాగేంద్రబాబు ఇతరులు పాల్గొన్నారు.

40 పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ- కోడేరు

కోడేరు మండల కేంద్రంలో 40 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మండలం మొత్తంలో ఓటర్ల సంఖ్య 34,380 ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 17635, స్త్రీలు 16745 ఉన్నారని తహసిల్దార్ సైదులు తెలిపారు.ఎత్తం, కొండ్రావుపల్లి, నర్సాయిపల్లి, నార్య నాయక్ తండ గ్రామాల్లో లాండ్ ఆర్డర్ ఎక్కువ విధించాలని పోలీస్ శాఖ వారిని కోరారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

దేశం విచ్ఛిన్నం కావడానికి దారితీస్తుంది : సీపీఐ(ఎం)

మదనాపురం : బీజేపీ పెరగడం అంటే.. దేశం విచ్ఛిన్నం కావడమే కారణానికి దారి తీస్తుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ అవరణలో మండల కార్యదర్శి వెంకట్రాములు అధ్యక్షతన ఉమ్మడి మండల శాఖ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విచ్ఛిన్నకర శక్తి బీజేపీ పార్టీదని గుర్తు చేశారు. మైనార్టీల పైన దాడులు పెరుగుతాయని, మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసే బీజేపీకి మందకృష్ణ మాదిగ వర్గీకరణ పేరుతో సానుకూలంగా ఉంటూ ప్రచారం చేస్తూ.. ప్రజలను తీవ్ర వివాదంలోకి నెట్టేసినట్లేనన్నారు. దేశ సంపదను నరేంద్ర మోడీ కారు చౌకగా ఆదాని, అంబానీలకు అప్పజెప్తున్నరని, నేషనల్ మానిటైజేషన్ పప్లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ఆరు లక్షల కోట్లకు అమ్ముకునేందుకు నరేంద్ర మోడీ సిద్దమయ్యారని విమర్శించారు. తెలంగాణలో 20 స్థానాలు గెలిచినా బీజేపీదే అధికారం అవుతుందని ప్రధాని మోడీ, రక్షణ శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అంటే 40 మంది ఎమ్మెల్యేలను కొని ఇతర రాష్ట్రాల మాదిరిగా ఇక్కడ కూడా అధికారం కోసం పాకులాడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇలాంటి వాటిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తకోట మండల కార్యదర్శి నిక్సన్, నాయకులు వెంకటేష్, చెన్నయ్య, విష్ణు, చిరంజీవి, సత్యన్న, లక్ష్మన్న, చిరంజీవి, మన్నెం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ర్యాలీ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి సతీమణి సుచరిత హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 13 ఏళ్ల నుంచి నియోజకవర్గంలో ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించిన ఘనత చిట్టెం రామ్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఇదివరకు చేసిన పనులను గుర్తుపెట్టుకుని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రైతులకు పేదలకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కేసీఆర్ అని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



వీపనగండ్ల : అసెంబ్లీ ఎన్నికల భాగంగా మండలంలోని తూంకుంట గ్రామంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు ఎస్సై రవి ప్రకాష్ ఆధ్వర్యంలో కవత్ నిర్వహించారు. మండలం, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రశాంతంగా నిర్వహిం చాలని పోలీసులకు కార్యక్రమాన్ని నిర్వహి ంచడం జరిగిందన్నారు. 30న జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మునీశ్వర్ రెడ్డి, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

ఆత్మకూరు; అమర చింత పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కవిత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ మాట్లా డుతూ.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ఆత్మగౌరానికి అహంకారకి జరుగుతున్న యుద్ధంగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే 2014 కాంగ్రెస్ పార్టీ గెలిచి అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి 20 కోట్లు తీసుకున్నారనిఆయన అన్నారు. అదేవిధంగా సమస్యలపై ప్రజలు తన దగ్గరికి వెళితే వీరిని బయటకు గెంటి వేయండిరా రా అని అంటారని, కావున అటువంటి అహంకారమైన మనిషి అవసరమా అని పరోక్షంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో అభివృద్ధి పథంలోకి రాష్ట్రాన్ని తీసుకొస్తుందని కావున చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులుఅరుణ్ కుమార్ ,ప్రకాష్,జిల్లా నాయకులు అయూబ్‌ఖాన్,కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి : సీపీఐ(ఎం)

ఆత్మకూరు;వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు ఎస్ రాజు జీఎస్ గోపి ఎస్ అజయ్ మాట్లాడుతూ మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ దళితుల పైన మైనార్టీల పై దాడులు, హత్యలు, అత్యాచారాలు చేస్తున్న బీజేపీని ఓడించాలని అన్నారు. ఈ దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఈ తొమ్మిదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలైన టువంటి రైల్వేను విమానయాన రంగాన్ని పోస్టల్ డిపార్ట్మెంట్‌ను ఎల్ఐసీని విశాఖ ఉక్కును సింగరేణి మరియు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడుదారులకు అప్పనంగా అమ్మేసిందని, దీని ద్వారా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది నిరుద్యోగులయ్యారని అన్నారు. ఈ దేశాన్ని బడా పెట్టు బడుదారులకు నరేంద్ర మోడీ అమ్మకానికి పెట్టారని మరోపక్క మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. బీజేపీ ఎజెండా అంటే హైదరాబాద్ పేరు మార్చడం అట్లాగే మైనార్టీల రిజర్వేషన్లు తీసేయడం ఈ దేశంలో ముస్లింలు క్రిస్టి యన్లు, ఇతర మైనార్టీ వర్గాల పైన దాడులు చేస్తూ హత్యలు, అత్యాచారాలు మహిళలపై వేధింపులు బీజేపీ చేయిస్తుందని ఈ విధానాలను ప్రజాస్వామ్య వాదులంతా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. బీజేపీ అభ్యర్థులను ఓడించాలని బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి మక్తల్ నియోజకవర్గంలో ప్రజల మౌలిక వసతులైన ఇండ్లు ఇండ్ల స్థలాలు రోడ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లాంటి సమస్యల్ని ఏమాత్రం పట్టించుకోకుండా మరోసారి ఓట్లు అడగడానికి బీఆర్ఎస్ అభ్యర్థి వస్తున్నారన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో మిలాకత్ అయిన బీఆర్ఎస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డిని ఓడించాలని మక్తల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ బైక్ ర్యాలీ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో సీపీఐ(ఎం) పార్టీ నాయ కులు ఏ బుచ్చన్న శ్యాంసుందర్ భారతీయుడు ఖాజాఫిర్ ఇస్మాయిల్ టీవీ రవి ఎస్ అరుణ్ కుమార్, టాంక్ ఆంజనేయులు, 100 మంది సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఓటరు ఓటును వినియోగించుకోవాలి



వనపర్తి : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం ఐ.డి ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు , ఒత్తిడులకు గురికాకుండా నిజాయితీగా ఓటు వేయాలని పత్రికా ముఖంగా కోరారు. నవంబర్ 30 నాడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటేలందరికి ఓటు వేయించడం జరుగుతుందని తెలిపారు. అయితే అందరూ సాయంత్రం పూట ఒకేసారి ఓటు వేయడానికి వెళ్లకుండా ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రతి ఓటరుకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లీప్ లు పంపిణీ చేయడం జరిగిందని, కానీ ఓటరు స్లీప్ తో పాటుగా ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేదా 12 రకాల గుర్తింపు కార్డులు ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకం, విద్యా, ఉపాధి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధి హామీ జాబ్ కార్డు వంటి ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పకుండా తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు. ఎట్టి పరిస్థితిలోను సెల్ ఫోన్ ను 100 మీటర్ల లోపల అనుమతించమని, అందువల్ల సెల్ ఫోన్ లేకుండా వచ్చి ఓటేసి పోవాలని తెలిపారు. మాక్ పోల్ అనేది ఉదయం 5.30 గంటలకు ప్రారంభం అవు తుందని అందువల్ల పొలిటికల్ పార్టీ ఏజెంట్లు ఉదయం 5.30 వరకు పోలింగ్ స్టేషన్ లో ఉండేవిధంగా చూసుకో వాలని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటలతో ఎనికాల ప్రచారం సమాప్తం అవుతుందని, 48 గంటల ఎన్నికల నిబంధనల చాలా కఠినంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు నుండి మ ద్యం దుకాణాలు మూసివేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా డబ్బు, మద్యం లేదా మరేదైనా ప్రలోభాలు జరుగుచున్నట్లు దృష్టికి వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలనీ, అందుకు 1950 లేదా సి విజిల్ యాప్ లేదా ఎన్నికల పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలనీ కోరారు. వచ్చిన ఫిర్యాదులు యుద్ధప్రాతిపదికన నిమిషాల వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అందుకు సరిపడా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, పోలీస్ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 30న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు మంజూరు చేయడం జరిగిందని, అందువల్ల ప్రతి ఓటరు తన ఓటును ఖచ్చితంగా వేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 296 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. దాదాపు అన్ని చోట్ల లోపల, బయట సి సి కెమెరా లు పెట్టడం జరిగిందని, వాటిని కంట్రోల్ రూం నుండి నియంత్రించడం జరుగుతుందన్నారు. 1587 మంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసి రూట్ అధికారులు, సెక్టోరియల్ , మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 271151 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 135654 మంది మహిళా ఓటర్లు 135491 మంది ఇతరులు 6 మంది ఉన్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కంటే పోలింగ్ శాతం పెంచేందుకు 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక పి. డబ్ల్యు.డి, మండలానికి ఒకటి చొప్పున 7 మాడల్ పోలింగ్ కేంద్రాలు, ఒక యువ ఓటర్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. దీవ్యంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు చేయడం జరిగిందని, కళ్ళు లేని వారికి సైతం బ్రెయిలీ లిపి ఓటరు స్లీప్ ఇతర సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.

ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని 541 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలీస్, రిజర్వు బలగాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలు శాంతియుతంగా స్వేచ్ఛగా జర్పించెందుకు అసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టడం జరిగిందన్నారు. వంద మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారామ్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి



వీపనగండ్ల : అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా మండలంలోని గ్రామాలలో 30న నిర్వ హించే ఎన్నికల పోలి ంగ్ స్టేషన్ల వద్ద వైద్య సిబ్బంది మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రాథ మిక వైద్యారోగ్య కేంద్రంలో సూపర్వైజర్లకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అందు బాటులో ఉండి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య సేవలు అందించాలని, నెలవారి సమీక్షపై టార్గెట్లు పూర్తయ్యా లేదా అని టార్గెట్లు రీచ్ గాని ఉప కేంద్రాల సిబ్బందిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూపర్వైజర్లకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలకు సెంటర్లో మందులు,సదుపాయాలు కల్పించాలని సిబ్బందికిసూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ శేఖర్, డాక్టర్ ప్రియాంక, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

144 సెక్షన్ అమలు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు-2023 నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలు పరిరక్షించడానికి నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 4 వరకు జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమిగూడి ఉండరాదని పేర్కొన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయరాదని, వేరే నియోజక వర్గం నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్ల స్థానికంగా ఎవ్వరూ ఉండకూడదని తెలిపారు. లాడ్జ్‌లు, గెస్ట్ హౌస్ లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు రాజకీయ పార్టీల వారు 28 నవంబర్ సాయంత్రం 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, లాడ్జీలలో బస చేయడానికి ఎవ్వరయిన హస్పిటల్ గురించి మరి ఏ ఇతర వ్యక్తిగత కారణాలతో వచ్చినట్లయితే వారు పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతించాలని తెలిపారు. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, లాడ్జీకి రాజకీయ పార్టీల వ్యక్తులు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బస చేయడానికి వస్తే వారిని అనుమతించవద్దని పేర్కొన్నారు. వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలని సూచించారు. 30 నవంబరు నాడు ఓట్లు వేసే ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీ బ్యానర్లు లేదా లోగోలతో షామియానా, పండల్ తదితర నిర్మాణాలను ఏర్పాటు చేయకూడదని, ప్రజల ఓట్లు పొందడానికై ఎవరైనా లేదా ఏ రాజకీయ పార్టీలు అయినా ఎలాంటి మైక్ లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఉపయోగించి ప్రచారం చేయడం , సమూహముగా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాలు ఉదాహరణకు టపాకాయలు లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదని, పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదని, పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ఓటింగ్ నేపద్యంలో నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుంచి నవంబరు 30 వరకు, డిసెంబరు 3 కౌంటింగ్ వరకు వైన్స్ షాపులు, కల్లు దుకాణాలు మూసి వేయాలని, ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు కూడా ఓటర్లను ఓటింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించరాదన్నారు. పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏవారైనా ఉల్లంఘించిన ఎన్నికల నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

కారు మనదే.. సర్కారు మనదే

- బీఆర్ఎస్ నాయకులు

ధరూర్ : కేటీ మండలంలోని యర్సన్ దొడ్డిలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా యర్సన్ దొడ్డి సర్పంచు గోపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణకు మూడోసారి సీఎం కేసీఆర్ అవుతు న్నార న్నారు. తెలంగాణ బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పాలన మరొక్కసారి తెలంగాణ రాష్ట్రంలో రావాలని ఆకాంక్షించారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటూ మోసపూరిత మాటలు చెబుతు న్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గద్వాల్ అభివృద్ధికి కృష్ణన్ననే గెలిపించాలని కోరారు. ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో..యర్సన్ దొడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా



వనపర్తి : నవంబర్, 28 సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల నిశ్శబ్దత ప్రారంభమైందని, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు అమలు చేయాలనీ వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం ఉదయం ఐ.డీ ఒ.సీ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తో కలిసి ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 48 గంటల ఎన్నికల నిశ్శబ్దత నిబంధనలను కఠినంగా చేయాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు. ఎస్.ఎస్.టి బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పోలీస్ సిబ్బందితో కలిసి మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, ఎక్కడ ఫిర్యాదు వచ్చిన నిమిషాల వ్యవధిలో చేరుకొని చేదించాలని ఆదేశించారు. పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ కేంద్రాల వద్ద నిబంధనలకు అనుగుణంగా సాఫీగా జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో ఒక మోబాయిల్ ఆరోగ్య వాహనం అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. నోడల్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా చర్యలు కఠినంగా ఉంటాయని ఆదేశించారు.ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్లు పూర్తి చేయాలి

చిట్యాలలోని ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ గోదాంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్లను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ రోజు సెక్టోరియల్ అధికారులకు, ప్రొసీడింగ్ అధికారులకు, సహాయక ప్రొసీడింగ్ అధికారులకు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో కావలసిన ఏర్పాట్లును చేయాలన్నారు. సెంటర్లో డిస్ట్రిబ్యూషన్ నాడు ఎలాంటి అవంతరాలు లేకుండా ఎన్ని కల సిబ్బందికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండా లన్నారు. టేబుల్లు, కౌంటర్ల ఏర్పాటు, బరికెట్ల ఏర్పాటు, విద్యుత్ సరఫర, సరైన మైక్ సౌండ్ సిస్టం ఉండాలన్నారు. వాహనాల పార్కింగ్, వాహనాల రవాణా సజావు గా జరిగేలా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేస్తున్నామని సూచించారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అన్ని ఏర్పాట్లతో పాటు, భోజన సదుపాయం ఏర్పాట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సిబ్బందికి కావలసిన మౌలిక సదుపాయాలు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన లో నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- జిల్లా, కేంద్ర, యూపీ, కర్ణాటక పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు
- జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పీ రితిరాజ్

జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు నవంబర్ 28వ తేదీ (మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ (సోమవారం)ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో ఉన్న 593 పోలింగ్ స్టేషన్స్ లలో 65 రూట్‌లలో దా దాపు 1200 మంది జిల్లా, కేంద్ర , యూపీఎస్‌పీ, కర్ణాటక పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞాప్తి చేశారు. జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు, గుంపులుగా తిరగొద్దని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శిం చొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యా సాలు ఇవ్వకూడదని పేర్కొ న్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరే గింపులు, పటాకులు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణిం చడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాం ఉదాహరణకు పటాకులు లేదా ఇతర ఎ దా ంా ల న ు తీసుకెళ్లరాదని అన్నారు. పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల



పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదని, అలాగే పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. 28-11-2023 సాయంత్రం5 గంటల నుంచి 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరూ తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

- జర్నల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా
- కలెక్టర్ పి ఉదయ్ కుమార్



కందనూలు : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో రాబోయే 48 గంటలు అత్యంత కీలకమని ఎన్నికల పరిశీలకులు మిథిలేష్ మిశ్రా అన్నారు. ప్రత్యేక పరిశీలన బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి, జర్నల్ అబ్జర్వర్ సతీష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ ఇస్మాయిల్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ గైకాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి నోడల్ అధికారులతో కలెక్టరేట్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచార కార్యక్రమాలు నిలిచిపోతాయని తెలిపారు. ఎన్నికల అధికారులు ఎన్నికలు పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు ఎన్నికల విభాగం అధికారుల కీలక పనులు మొదలవుతాయని వివరి ంచారు. 144 సెక్షన్ అమలులోకి వస్తుందన్నారు. పార్టీల ప్రచారాలను నిలిపివేయాలన్నారు. 29, 30 తేదీల్లో దినపత్రికలు, టీవీ ఛానళ్లలో ఇచ్చే తర్వాత ఎన్నికల విభాగం అధికారుల కీలక పనులు మొదలవుతాయని వివరించారు. ప్రకటనలకు అభ్యర్థులు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతులు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ప్రకటనలు, బల్క్ మెసేజ్లు పంపకూడదన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై 'సీ విజిల్' యాప్ ద్వారా కానీ, కలెక్టరేట్లోని ప్రత్యేక కంట్రోల్ రూం నంబరు '1950'కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, పార్టీల నాయకులు నేటి సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా విడిచి వెళ్లాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల లోపల, ఆవరణ బయట సీసీ కెమె రాలు బిగించాలన్నారు. ఈ నెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తతతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ ఒక్క అధికారి అలసత్వంగా ఉండడానికి వీలులేదని హెచ్చరించారు. జిల్లాలో శాంతి యుతంగా పోలింగ్ జరిగేలా ప్రతి ఎన్నికల నోడల్ అధికారి అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల బాధ్యతలను నోడల్ అధికారులు పూర్తి పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే ఫిర్యాదుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరి ంచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు జిల్లా ఎన్నికలవివిధవిభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.